# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

బుధవారం | 16 | అక్టోబర్ | 2024 పేజీలు: 7


## గీతం విద్యాలయాన్ని సందర్శించిన

# కేంద్ర మంత్రి జయంత్ చౌదరి



మధురవాడ అక్టోబర్ 15మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వ స్కిల్ డవలప్‌మెంట్,ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి జయంత్‌చౌదరి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. వైద్య రంగంలోని వారికి నైపుణ్యాలను పెంచడానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని, మూర్తి ప్రయోగశాలలను, మేకర్స్ స్పేస్,వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్‌లను ఆయన సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.
ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ భారతీయ యువతలో నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ముఖ్యంగా పరిశ్రమల అవసరాలకు, యువతలో నైపుణ్యాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూరించడానికి ఎప్పటికప్పుడు గ్యాప్ స్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక శాస్త్రాలు అభ్యసించే యువతకు సహితం ఉపాధిఅవకాశాలు పెంచడానికి ప్రత్యేక ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నామ న్నారు. జాతీయ స్థాయిలో నైపుణ్యాలను ప్రోత్సహించడానికి స్కిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.యువ పరిశోధకులను ప్రోత్సహించడానికి మూర్తి రీసెర్చ్ గ్రాంట్ రూపంలో పరిశోధన నిధులను కేటాయిస్తున్నట్లు వెల్లడిరచారు.అలాగే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని సిలబస్‌లో అందుకు తగ్గ మార్పులు చేశామని, పరిశ్రమలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులలలో స్టార్టప్ సంస్కృతిని పెంచడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహితం నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారించిందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ విభూతి సత్యదేవ్, పలువురు డైరక్టర్‌లు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.





# ఇంకా బాగా చదవాలి...

# ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

## సీతమ్మధార నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కితాబు

## లివిద్యార్థుల పఠనా సామర్థ్యాల పరిశీలన, మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

విశాఖపట్టణం, అక్టోబర్ 15 మనం న్యూస్ : సీతమ్మధార నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల ప్రదర్శించిన పఠనా సామర్థ్యాలను, ఆంగ్లంలో మాట్లాడిన తీరు, గణితంలో చూపిన ప్రతిభను చూసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఎంతో సంతోషించారు. శెహెభాస్ ఇంకా బాగా చదవాలని మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. వారి ఉత్సాహం చూసిన ఆయన గుడ్ కీప్ ఇట్ అప్ అని కితాబిచ్చారు. సీతమ్మధార పరిధి పీ%డ%టీ కాలనీలోని నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాలను మంగళవారం ఉదయం సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పదో తరగతి విద్యార్థుల గదికి వెళ్లి వారితో కాసేపు మాట్లాడారు. ఇప్పటి వరకు అయిన సిలబస్ పై కొన్ని పాఠ్యాంశాలు విద్యార్థులచే చదివించిన ఆయన పలు ..మిగతా 2లో

# అంగరంగ వైభవంగా సిరిమానోత్సవం



విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో విజయనగరం, అక్టోబర్ 15 : ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సంప్రదాయానుసారం పాలధార, తెల్ల ఏనుగు, అంజలిరథం, బెస్తవారి వల ముందు నడవగా అమ్మవారి సిరిమాను ముమ్మార్లు పురవీధుల్లో ఊరేగింది. సిరిమాను రూపంలో పైడితల్లి అమ్మవారు తన పుట్టినిల్లు అయిన కోట వద్దకు వెళ్లి రాజ కుటుంబాన్ని, ఉత్సవానికి హాజరైన అశేష జన వాహినిని ఆశీర్వదించారు. ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంకట్రావు అమ్మవారికి ప్రతిరూపంగా సిరిమాను అధిరోహించి భక్తులకు ఆశీస్సులు అందించారు. సిరిమాను రథం నడక మధ్యాహ్నం 3.43 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5.30 గంటలకు ముగిసింది. ఈ అపూర్వ ఘట్టాన్ని లక్షలాదిమంది భక్తులు తిలకించి పరవశించిపోయారు. పైడిమాంబకు భక్తులు జేజేలు పలికారు. రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై ..మిగతా 2లో



# అంగరంగ వైభవంగా
# సిరిమానోత్సవం

మొదటి పేజీ తరువాయి...

వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సిరిమాను రథం వెంట ఉండి ఆద్యంతమూ నడిపించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ.... ఎప్పటికప్పుడు సిబ్బందికి ఆదేశాలను జారీ చేస్తూ, ఉత్సవాన్ని సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేసారు.

అమ్మవారి సిరిమానోత్సవాన్ని పూసపాటి వంశీయులు, పైడితల్లి ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు, ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు, సుధా గజపతి,



ఊర్మిళగజపతి, ఇతర రాజ కుటుంబీకులు ఎప్పటిలాగే కోట బురుజు పైనుంచి తిలకించారు. వీరితోపాటు మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విశాఖ ఎంపి భరత్, నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి, ఉండి ఎంఎల్ఏ ఆర్.రఘురామకృష్ణరాజుతదితర ప్రముఖులు సిరిమానోత్సవాన్ని వీక్షించారు. రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తమ కుటుంబంతో కలిసి డిసిసిబి వద్ద ఆసీనులై ఉత్సవాన్ని తిలకించారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఇతర పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా యంత్రాంగం కృషి ఫలితంగా సిరిమానోత్సవం అత్యంత ఘనంగా, సంప్రదాయ బద్ధంగా, ప్రశాంతంగా పూర్తయింది.

**కోటలో పులి వేషాలు కత్తి సాము ప్రదర్శన తిలకించిన ప్రముఖులు**

విజయనగరం పైడితల్లి అమ్మవారి సినిమానోత్సవాల్లో భాగంగా కోటలో మాన్సస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిరిమానోత్సవం పూర్తయిన వెంటనే కోటలోని మాన్సస్ కార్యాలయం వద్ద పులి వేషాలు, కత్తి సాము ప్రదర్శన లను కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏం.పి.లు శ్రీభరత్, కలిశెట్టి అప్పల నాయుడు, శాసన సభ్యురాలు అదితి గజపతి, జిల్లా కలెక్టర్ డా బి ఆర్ అంబేద్కర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్, సుధా గజపతి తదితరులు తిలకించారు.







# ఇంకా బాగా చదవాలి...
# ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

కోణాల్లో ప్రశ్నలు సంధించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, బాధ్యతగా నడుచుకుంటూ ప్రణాళిక ప్రకారం బాగా చదువుకోవాలని సూచించారు. ఆంగ్లం, హిందీపై పట్టు సాధించాలని చెప్పారు. పదో తరగతి తర్వాత జరిగే పోటీ పరీక్షల్లో సత్తా చాటాలని హితవు పలికారు. విద్యార్థుల్లోని ఆసక్తిని గమనించి పఠనా సామర్థ్యాలను మరింత పెంచాలని, చదివిన అంశాలను సులభంగా అర్థం చేసుకునేలా దీర్ఘకాలం గుర్తు పెట్టుకునేలా మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను, విద్యా శాఖ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం అదే పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక అమలు తీరును పరిశీలించారు. అక్కడ తయారు చేసిన ఆహారాన్ని రుచి చూశారు. ఈ క్రమంలో భోజన తయారు, సరకుల వినియోగం ఇతర అంశాలపై నిర్వాహకులతో మాట్లాడారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్. చంద్రకళ, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.



### చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలి

గర్భిణులకు, చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్థానిక రేసపువానిపాలెంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల హాజరు శాతాన్ని, సరకుల నిల్వలను పరిశీలించారు. పిల్లల నేమ్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ క్రమంలో కాసేపు చిన్నారులతో ముచ్చటించారు. వారితో సరదాగా గడిపారు.

తనిఖీలో భాగంగా నిర్వాహకులతో మాట్లాడిన ఆయన పలు అంశాలపై సూచనలు చేశారు. నెలవారీ సరకులు, టీహెచ్ఆర్, కేంద్రానికి వస్తున్న చిన్నారులకు అందిస్తున్న ఆహారం తదితర అంశాలపై నిర్వాహకులను ఆరా తీశారు. లోపాలు తలెత్తకుండా సరకులను అందజేయాలని, చిన్నారులకు, గర్భిణులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అక్కడివారిని ఆదేశించారు.

### రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
### రేసపువానిపాలెం యూపీహెచ్సీ సందర్శనలో జిల్లా కలెక్టర్

ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలని, సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పాత రేసపువానిపాలెం పరిధిలోని యూపీహెచ్సీని మంగళవారం ఉదయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. ఓపీ సంఖ్య, అందుబాటులో ఉన్న మందుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అక్కడకు విచ్చేసిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలో పని చేస్తున్న ఉద్యోగుల హాజరు పుస్తకాలను, ఇతర రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయన వెంట వైద్య అధికారులు, వైద్యులు తదితరులు ఉన్నారు.



## పేద కుటుంబాలకు కొండంత అండ చంద్రన్న బీమా

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, అక్టోబర్ 15, మనం న్యూస్: పేద, మధ్య, ధనిక అని తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆశరానిచ్చే చంద్రన్న బీమా పథకం రెడీ అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కేవలం కుటుంబంలో సంపాదన పరుడికి మాత్రమే బీమా వర్తించేదని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని అన్నారు. 17 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ ఈ భీమా వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో ఉండే 1.21 కోట్ల కుటుంబాలకు, 3.07 కోట్ల మందికి వర్తిస్తుందని అన్నారు. ఇంతమంచి పథకాన్ని అమలు చేయడంతో పాటు అందరికీ వర్తించేలా పథకాన్ని విస్తరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయ పూర్వక ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

### శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశాన్ని అగ్రగామిగా నిలిపిన వ్యక్తి కలాం -గంటా శ్రీనివాసరావు

మధురవాడ అక్టోబర్ 15మనం న్యూస్ : శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అని మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతలో, విద్యార్థుల్లోనూ నిరంతరం స్ఫూర్తి నింపిన వ్యక్తి కలాం అని, ఆయన భారతీయుడు కావడం గర్వ కారణమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయాజులు మాట్లాడుతూ కలలు కనండి ఆ కలలు నెరవేర్చుకోండి అని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన మహన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరి తెలుగు యువత ఉపాధ్యక్షులు గారె గురునాథ్,ఆరో వార్డు టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ,8వ వార్డ్ కార్పొరేటర్ లోడగల అప్పారావు, మాజీ కార్పోరేటర్ మన్యాల సోంబాబు, పిల్లా వెంకటరావు, నమ్మి శ్రీను, లొడగల జానకి రామ్, నాగోతి సూర్యప్రకాష్, నాగేశ్వరరావు , కలివెల్లు బుజ్జి, బోయి రమాదేవి. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ క్రియాశీలక కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఇసాక్, కర్రి నరేష్, దీని సునాని, కాకర సురేష్, దళై శివ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల తక్కువ పెట్టుబడితో -ఎక్కువ పంట దిగుబడి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

### టాకూరు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏఓ ఉమా మహేశ్వరీ





అనంతగిరి అక్టోబర్15 (మనంన్యూస్)మండలంలో టోకూరు పంచాయతీ లో స్థానిక సర్పంచ్ కిల్లో మొస్య ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ ఏఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతు పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచి లాభ సాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సులభతర వ్యవసాయం చేయడానికి ప్రభుత్వం వ్యవసాయ యంత్రాలుపంపిణీ జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మెరుగైన వ్యవసాయం, సమస్య పరిష్కారం కోసం మండల వ్యవసాయ అధికారులైనమాకు సత్వరమే సంప్రదించాలని సూచించారు.అలాగే సర్పంచ్ కిల్లో మొస్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం రైతులకు అందటంలో పలు జాప్యం జరుగుతుందని ఇప్పటి వరకు చాలా మంది రైతులకు పిఎం కిషన్ రైతు భరోసా అందలేదని ఇలాంటి వారిని గుర్తించి లోపాలను సరిచేసి సత్వర పరిష్కారం చేపట్టాలని అన్నారు.ముందుగా వ్యవసాయ అధికారి రైతుల పంటపోలాలను పరిశీలించారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సారా దొన్ను టీడీపీ నాయకులు కిముదు కళరాజు చిన్నయ్య ఎగ్రికల్చర్ అసిస్టెంట్ ఉష సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అబ్యసన వైకల్యాలపై అవగాహన సదస్సులు

మధురవాడ అక్టోబర్ 15మనం న్యూస్ : అభ్యసన వైకల్యాలు తొలగించి పిల్లల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్టు ఎమ్ ఇవో పి. అనురాధ చెప్పారు. మంగళవారం మధురవాడ మిని భవిత కేంద్రంలో డిక్లీషియా అవేర్నెస్ మాసోత్సవాలలో బాగంగా వాక్ ఫర్ డిక్లీషియా పేరిట అవగాహన ర్యాలి నిర్వహించారు. అనంతరం ఇక్కడ విభిన్న ప్రతిభా వంతులు అయిన చిన్నారులకు అబ్యసన వైకల్యాలు ఎలా అధిగమించాలి, తీసుకోవలసిన చర్యలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలపై ఎటువంటి వత్తిడి కలిగించకుండా వారి అర్థం అయ్యే రీతిలో భోధన చేయడంతో పాటు వారి వెనుకబాటు తనాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైకల్యాలు ఉన్న పిల్లలను భవిత కేంద్రాల్లో చేర్పించి వీటి సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్ రవికృష్ణ, భవిత కేంద్రం శిక్షకులు ఎస్. మహాలక్ష్మి, ఎస్కే సలీమాసహిజ తదితరులు పాల్గొన్నారు.



# అల్లూరి సీతారామరాజు జిల్లా సమస్యలపై కేంద్ర మంత్రికి విన్నపాలు



విశాఖపట్నం, అక్టోబర్ 15 మనం న్యూస్: విశాఖపట్నం వచ్చిన కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రిని జయంత్ చౌదరిని కలిసినట్లు భారతీయ ఆదివాసుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సభ్యురాలు గదుతూరి రామలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాకు మరొక నవోదయ విద్యాలయ పాఠశాల మంజూరు చేయాల్సిన అవసరం ఉందని మంత్రిని కోరినట్టు తెలిపారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను కేంద్ర ప్రభుత్వం 2019 –2021 లో మంజూరు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మంజూరు అయినటువంటి స్కూల్స్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని పేర్కొన్నారు. వాటి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. డోర్నాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ శాశ్వత భవనంలో నడుస్తున్నప్పటికీ ఆ స్కూలుకు ప్రహరీ గోడ నిర్మించకపోవడం, సెక్యూరిటీ గార్డు నియమించకపోవడంతో అపరిచితులు స్కూల్ లోకి తరచుగా ప్రవేశిస్తున్నారని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థుల రక్షణ గురించి ఆందోళన చెందుతున్నారని తక్షణమే ప్రహరీ గోడ నిర్మించి, సెక్యూరిటీ గార్డు నియమాకానికి ఆదేశాలు ఇవ్వమని కోరినట్లు తెలిపారు. స్కూల్ విద్యార్థులు తీవ్ర మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నారని, కొండ ప్రాంతంలో నిర్మించిన స్కూల్ భవనంలోకి తరచుగా విష సర్పాలు వస్తున్నాయని తెలిపారు. మంచి నీటి సమస్య పరిష్కారానికి అదేవిధంగా విద్యార్థుల రక్షణ కోసం తగుచర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా భౌగోళికంగా విస్తీర్ణంలో దేశంలోనే పెద్ద జిల్లాలలో ఒకటని, ఇది అత్యంత వెనుకబడిన గిరిజన జిల్లా అని ఇక్కడ చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవడానికి స్కిల్ డెవెలెప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అల్లూరి సీతామరాజు జిల్లాను కేంద్ర ప్రభుత్వం ఆశయ (ఏస్పిరేషనల్) జిల్లాగా ఎంపిక చేసిందని తెలిపారు. ఈ జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా సహకరించాలని కోరినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి సమస్యలన్నింటినీ విని తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.



## పల్లె పండుగ కార్యక్రమంలో వివిధ పంచాయతీల్లో ఘన నిర్వహణ

పెదబయలు సెప్టెంబర్ 15మనం న్యూస్ :- అల్లూరి జిల్లా పెదబయలు మండలంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయా పంచాయతీలలో భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా మండల ఏపీవో అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మొక్కల పెంపకం తదిత పనులలో భాగంగా ఆయా పంచాయతీలకు పనులు ప్రారంభించమని తెలిపారు, ప్రభుత్వ ఆదేశాలు మేరకు పల్లె పండగలో భాగంగా లక్ష్మీపేట, అడుగులు పుట్టు, సీత గుంట, సీకరి అరడ కోట పంచాయతీల్లో భూమి పూజ చేసి వివిధ రకాల ట్రెంచ్ వర్క్స్ , రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ , పనులు ప్రజా ప్రతినిధులతో ప్రారంభించడం జరిగింది. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ జడ్పిటిసి ఉపాధి హామీ సిబ్బంది అయినటువంటి ఏపీఓఈసి టిఎస్ విఆర్పిలు మెట్లు వేతన్దారులు కలిసివిజయవంతంగా చేస్తారని ఆయన తెలిపారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

మధురవాడ అక్టోబర్ 15 మనం న్యూస్: జీవిఎంసీ ఆరో వార్డు పరిధి పీఎం పాలెం సమీపంలో ఉన్న కమ్యూనిటీ హాల్ లో, పి.హెచ్.సి. దగ్గర, ప్రధానమంత్రి విశ్వకర్మ స్కీమ్ పై బుధవారం మధ్యాహ్నం 3గంటలకు ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జోన్–2 జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం తెలిపారు. దీనికి సంబంధించిన స్థానిక ప్రాంతాల ప్రజలందరూ అవగాహన కార్యక్రమంలో పాల్గొని పథకాలను సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చు అన్నారు.

# దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, అక్టోబర్ 15, మనం న్యూస్: రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా దేశానికి విశిష్టసేవలు అందించిన గొప్ప దార్శనికుడు డా. ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ అని తెలుగుదేశం పార్టీ భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. అబ్దుల్ కలామ్ 93వ జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ 3వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న కలామ్ విగ్రహానికి గంటా నూకరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ పటంలో దేశం ఉన్నంతవరకు దేశ ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఆరాధించే గొప్ప సేవకుడు అబ్దుల్ కలామ్ అని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనకు పద్మవిభూషన్, భారతరత్న అవార్డులు ఇచ్చి గౌరవించిందని గంటా నూకరాజు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, జలగడుగుల మురళి, రాజగిరి రమణ, వియ్యపు పోతురాజు, కాసరపు ఎల్లాజీ, మహేష్, గండిబోయిన పోలిరాజు, పైడిపల్లి నర్సింగరావు, అర్ధపాకల గురునాధ్, నొల్లి రమణ, సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రాబజారులో వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు





విజయనగరం, అక్టోబర్ 15 మనం న్యూస్: పట్టణంలో విశేష ప్రజాదరణ పొందుతున్న అఖిల భారత డ్వాక్రాబజారులో వస్తువుల ప్రదర్శన మరియు అమ్మకాలు రోజురోజుకి పెరుగుతున్నాయి. విజయనగరంలో ఈ నెల 11 నుండి నిర్వహిస్తున్న ఈ బజారులో ఇంతవరకు 3.23 కోట్లు వ్యాపారం జరిగింది. వివిధ రకాల అలంకార వస్తువులు, హస్తకళలు, చేనేత వస్త్రాలు, దుస్తులు తినుబండారాలతో ఈ ప్రదర్శన అన్ని వర్గాలను ఆకట్టుకునేలా కొనసాగుతుంది 18 రాష్ట్రాల చెందిన మహిళా సంఘాల వారు 254 స్టాల్స్ లో 289 మంది యొక్క ఉత్పత్తులు ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా డ్వాక్రాబజారు ప్రాంగణంలో ఆహ్లాదం కలిగించేందుకు మన సంస్కృతి సాంప్రదాయాలు అందరికీ చాటి చెప్పేందుకు ప్రతీ రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డి.ఆర్.డి.ఏ. పథకసంచాలకులు ఏ.కళ్యాణ చక్రవర్తి తెలియజేసారు.

మంగళవారం ఉదయం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, డ్వాక్రాబజారులో ఏర్పాటు చేసిన స్టాల్స్ అన్నింటిని పరిశీలించి డ్వాక్రా మహిళలతో ముచ్చటించి సంతోషం వ్యక్తం చేయడం జరిగినది. పార్వతీపురంమన్యం జిల్లా సీతంపేట నుండి వచ్చిన వెదురు ఉత్పత్తులతో తయారు చేసిన పూల కుండీలను, మిల్లెట్స్ అమ్మకాలు గురించి అడిగి తెలుసుకొని ఆనందం వ్యక్తం చేయడం జరిగినది, అయనతో పాటు నాబార్డ్ డి.డి.యం. టి.నాగార్జున హాజరు కావడం జరిగినది. ఆర్థిక భరోసా కల్పించేందుకు ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజార్ సందర్శకులతో కళకళలాడుతుంది. ఎటు చూసినా ఆకర్షించే బొమ్మలు, వివిధ రకాల పచ్చళ్ళు, జ్యుయలరీ వస్తువులు, అటవీ ఉత్పత్తులు, వెదురు వస్తువులు, ఎటుకొప్పక బొమ్మలు, ఆత్రేయపురం పూతరేకులు, మాడుగుల హల్వా, కాకినాడ కాజా, హెర్బల్ ప్రొడక్ట్స్ మరియు చిరుదాన్యాలతో తయారు చేసిన వంటకాలు ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగినది. పైడితల్లి అమ్మవారి పండగ వేళ %-% వస్త్రాలు , గృహోపకరణాలు కోసం కాళ్ళరిగేలా షాపులు చుట్టూ తిరగాల్సిన పని లేకుండా వందల రకాల ఉత్పత్తులు ఒకే చోట లభ్యం కావడం వలన సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అరుదుగా దొరికే అనేక వస్తువులు ఇక్కడ స్టాళ్ళలో ఆకట్టుకుంటున్నాయి. బయటి మార్కెట్లో ధరలతో పోలిస్తే ఇక్కడ చవకగానే వస్తువులు దొరుకుతున్నాయని సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సామాన్యులపై ధరల పిడుగు

## మండుతున్న నిత్యావసరాల ధరలు ధరల అదుపు బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే - సిపిఐ




మధురవాడ అక్టోబర్ 15 మనం న్యూస్ : అధిక ధరలు పై నిరసన తెలియజేస్తూ మధురవాడ శివశక్తినగర్ లో మంగళవారం ఇంటి ఇంటికి కరపత్రాలు పంచుతూ సిపిఐ ప్రచారం చేపట్టింది.ఈ సందర్భంగా ఏం కొనేటట్టు లేదు..ఏం తినేటట్టు లేదు...

ధరలిట్టా మండబట్టే...అంటూ పాడుకోవడం తప్ప ఇపుడు మరో దిక్కు లేకుండా పోతున్నదని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు తెలిపారు.ఆయన మాట్లాడుతూ మన దేశంలో నిత్యావసర వస్తువులు, కూరగాయలు ధరలు విపరీతంగా పెరిగాయి. మోదీ మూడోవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత వ్యాపారస్తులు పండుగ చేసుకున్నారని, ధరలు నియంత్రణ చేసే నాదుడు బ్లాక్ మార్కెట్ విచ్చిల విడిగా చేసుకుంటున్నా అడిగే నాధుడు లేకుండా పోయారని, ఆగస్టు నెలలో 3.65 శాతంగా ఉన్న ద్రవ్యోల్బనం దసరా నాటికి 5.49 శాతానికి చేరుకున్నాదని, దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్య జనం నోట్లోకి నాలుగువేళ్లు పోవాలంటే గగనం అవుతున్నదని, ధరల భారం కోట్ల కుటుంబాలను పస్తులు పెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎ కూరగాయలుఐనా కేజీ వంద అయ్యిందని, వంట నూనెలు సైతం భగ్గుమంటున్నాయి. పామాయిల్, సన్ ఫ్లవర్ నూనెలు లీటర్‌కు 20 రూపాయలకు పైగా పెరిగిందన్నారు. వేరుశనగ నూనె 160 రూపాయలు దాటి డబుల్ సెంచరీని టచ్ చెయ్యబోతోందన్నారు. కొబ్బరి నూనెదీ అదే దారి, వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలు భారీగా పెంచడమే ఈ మంటకు కారణమట అని పేర్కొన్నారు. బుక్కయ్యేది మాత్రం వినియోగదారుడే అని ఆకుకూరలైతే ముట్టుకుంటే చాలు అగ్గి రాజుకుంటోందన్నారు. ఐదు వందల నోట్లు రెండు పట్టుకెళితే తప్ప కనీసం నాలుగైదు రకాల కూరగాయలతో చేతిలో సంచి నిండడం లేదని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని ధరలు అదుపు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు ఎం డి బేగం, ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, ఎస్ కె సల్మా, బి కేశవయ్య, రవి, వెంకటేశ్వరరావు, ఎం అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పల్లె పండుగ

అనంతగిరి అక్టోబర్15 (మనంన్యూస్):రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో వివిధ గ్రామపంచాయిస్థాయిలో స్థానిక అధికారులు అలాగే కూటమి నాయకులు తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షులు అంటిపర్తి బుజిబాబు సమక్షంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా




కొత్తూరు,కాశీపట్నం పంచాయితిలో పల్లె పండుగా నిర్వహించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు

ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు టిడిపి కార్యదర్శి ఆనందరావు జోగులు,కో అప్పన్ సభ్యులు మదీనా సార దొన్ను ఉపసర్పంచ్ గాలి నరసింహ మూర్తి కళారాజు చిన్నయ పుష్పనందం సిరాగం దేముడు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ భూమి పూజ నిర్వహించిన స్థానిక సర్పంచ్ పి మాధవరావు



పెదబయలు సెప్టెంబర్ 1మనం న్యూస్ :- అల్లూరి జిల్లా పెదబయలు మండలం కిత్తుకొండ గ్రామంలో పల్లె పండగ మంగళవారం స్థానిక సర్పంచ్ పి మాధవరావు ఆద్వర్యంలో ఈ భూమిచదును లబ్ధిదారుడు కిమంకరి వెంకటేశ్వర్లు స్థలంలో భూమి పూజ చేసి సర్పంచ్ పలాసి మాధవరావు, ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఎటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని పల్లె పండుగ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు ప్రతి ఇంటా ప్రతి గ్రామానికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులను గుర్తించి రైతుకు లబ్ధి పోదెల ప్రతి ఒక్కరు సహకరించి పనులు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి సీత గుంట ఎంపీటీసీ మండల ఫోరమ్ అధ్యక్షులు కిమంకరి బొంజు బాబు , మాజీ ఎంపీపీ ,వి కొండయ్య ,వైస్ సర్పంచ్ బొండా గంగాధరం వార్డ్ మెంబర్ పి ,వెంకట్రావు సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, మాజీ వార్డ్ మెంబర్ తెల్లన్న , వెలుగు ఈ సి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, స్థానిక వీ ఆర్ పి , లు సదానందం, సన్యాసమ్మ, వీ ఆర్ వో ఆజాద్, సర్వేయర్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు



# దోడిపుట్టు,బాకుబెడ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ముంచంగిపుట్టు అక్టోబర్ 15 (మనం న్యూస్) : మండలంలో దోడిపుట్టు పంచాయితీ దోడిపుట్టు, పెదగూడ పంచాయితీ బాకుబెడ గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు అధిగ దిగుబడులను పొందుటకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించవలసిన ఆవశ్యకత, కూరగాయలు పండించే విధానాలు గూర్చి రైతులకు వివరించారు. కూరగాయలు నాటేముందు లోతు దుక్కులు చేసుకోవాలని, వేప పిండి, పశువుల గెత్తం కలిపి పొలాల్లో జల్లుకోవాలని, నారు పోసిన తర్వాత బోదే పద్ధతిలో నారు పొలంలో నాటుకోవాలని రైతులకు వివరించారు. కూరగాయల పంటలలో కాయ తొలుచు పురుగు నివారణకు పంటసానిటేషన్ చేయాలని, రసం పీల్చు పురుగుల నివారణకు పసుపు, నీలిరంగు జిగురు అట్టలు ఎరా పంటలుగా బంతి, ఆవాలు వేసుకోవాలని సూచించారు. మేలైన పశు సంపద వాటి అభివృద్ధి పోషణ పద్ధతులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దోంబుదర్, ఉప సర్పంచ్ హరిప్రసాద్, ఉద్యానవన అధికారి శరణ్య మాధురి, జె వి ఓ లు యమునా, అనురాధ, గ్రామ ఉద్యాన సహాయకులు గోపాల్, పరశురాం, గ్రామ రైతులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మారుమూల గ్రామాలలో సుడిగాలి పర్యటన

పెదబయలు సెప్టెంబర్ 15మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం జామిగూడ పంచాయతీ గ్రామం లో పాఠశాలవిద్యార్థుల తో ముచ్చటించి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారానికై మార్గదర్శకాలను చూడాలని స్థానిక ఎస్సైని ఆదేశించారు గంజాయి పంటలు పండించరాదని సాంప్రదాయ పంటలు ముద్దని ప్రజలకు సూచించారు, గంజాయి పంట పండించడం గాని అమ్మడం గాని రవాణా చేయడం గాని చట్టరీత్య నేరమని ప్రజలకు తెలియపరచారు, అనంతరం రూఢకోట ఏఓపి నీ సందర్శించారు రోజువారి విధుల గురించి ఆరా తీశారు గంజాయి రవాణా అరికట్టేందుకు విధులకు సక్రమంగా నిర్వహించాలని తగు సూచనలు ఇచ్చారు, అనంతరం డ్రోన్ కెమెరాల ద్వారా పరిసర ప్రాంతాలకుసర్వే నిర్వహించమని తెలిపారు, పూర్తిస్థాయి వాహనాలను తనిఖీలు నిర్వహించి ప్రతిరోజు సమాచారం ఇవ్వాలని ఆయనసిబ్బందికి, సూచించారు టైమింగ్ మార్చుకొని సమయపాలనతో ప్రతి జంక్షన్ వద్ద పూర్తిస్థాయిగా తనిఖీలు నిర్వహించాలని ఆయన కోరారు,

ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కే రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# పంచాయతీ పరిపాలన విధానం పై అవగాహన కలిగి ఉండాలి

కే కోటపాడు అక్టోబర్ 15 : గ్రామపంచాయతీలు పరిపాలన విధానంపై స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్యంగా సర్పంచ్, వార్డు మెంబర్లు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో సాంబశివరావు కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో డైరెక్టర్, ఏపీఎస్ ఐ ఆర్ డి పి ఆర్, విజయవాడ ఆదేశాల మేరకు ఆర్. జి. ఎస్. ఎ., కార్యాచరణ ప్రణాళిక %-% 2024-25 ఆర్దిక సంవత్సరంనకు సంబందించి గ్రామ పంచాయతిలలో సాదారణ పరిపాలనా విధానం ఏపీపీఆర్ చట్టం 1994 యొక్క ముఖ్య నిబం దనలు మొదలగు 10 అంశాలపై మండల స్థాయిలో ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ఒక ఉప సర్పంచ్, ఇద్దరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించవలసినదిగా ఆదేశములు మేరకు మంగళవారం తొలి బ్యాచ్ క్రింద 16 గ్రామ పంచాయతిలలో వున్న ఉప సర్పంచ్ లు ఇద్దరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది.

# గ్రామాల అభివృద్దే పల్లె పండుగ ముఖ్య ఉద్దేశం

**పాయం దేవి**



ఎటపాక: అక్టోబర్ 15 మనం న్యూస్ : గ్రామాల అభివృద్ధి పల్లె పండుగ ముఖ్య ఉద్దేశమని, గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కొమ్ము కొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కొమ్ము కొత్తగూడెం గ్రామపంచాయతీలో మంగళవారం పశువుల షెడ్లు నిర్మాణం కోసం కొమ్ము కొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా కొబ్బరికాయ కొట్టి ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పశు వుల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక షెడ్లను నిర్మించుటకు షెడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వెనుకబడిన గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని,గ్రామ పంచాయతీల అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యం అనే ఆమె తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మణికంఠ, గ్రామ కమిటీ సభ్యులు గుత్త వెంకటేశ్వరరావు, వెటర్నరీ డాక్టర్ కాకా రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ కారం రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సరియం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ మార్కెటింగ్‌పై రైతులకు అవగాహన

**తక్కువ ధరకు దళారులకు అమ్మి మోసపోవద్దు**
**ఏఈఓ కె శ్రీరాములు, జీసీసి డీఎం బి సింహాచలం.**




ముంచంగిపుట్టు అక్టోబర్ 15(మనం న్యూస్): ఐటీడీఏ ఆధ్వర్యంలో రైతులకు కాఫీ మార్కెటింగ్ పై మండలంలో గల కించాయిపుట్టు, బంగారుమెట్ట పంచాయతీల పరిధిలో గుమ్మసిరగంపుట్టు, సొలగంపుట్టు గ్రామాలలో మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్టు కాఫీ డిపార్ట్మెంట్ ఏఈఓ కే శ్రీరాములు, జిసిసి డిఎం సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాఫీ రైతులు బాగా పండిన పళ్ళను సేకరించి ఐటిడిఏ కాఫి డిపార్ట్మెంట్ కు అమ్మితే రైతులకు అధిక ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన కాఫీ పంట దళారులకి తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు బాగా పండిన కాఫీ పళ్ళని మాత్రమే సేకరించాలని, కాయలని కోయరాదని అన్నారు. సరిగ్గా పక్వానికి రానీ కాయలని కోసి అమ్మటం ద్వారా రైతులు గిట్టుబాటు ధర కోల్పోయి నష్టపోతారని, కాఫీ రైతులు బాగా పండిన పళ్ళను మాత్రమే సేకరించలన్నారు. బేబీ పల్పర్ లో ఆడిన పార్చ్ మెంట్ కాఫీ చేసినయెడల పది రోజులు డ్రయింగ్ యార్డ్ లలో ఆరవేసి జీసీసీలో విక్రయించాలని, ఇలా చేయటం వల్ల రైతులకు మంచి ధర లభిస్తుందన్నారు. రైతులు దళారుల మాయమాటలకు లోబడి నష్టపోవద్దని, ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎఫ్ సి ఎల్ కొండలరావు లైజన్ వర్కర్స్ వంతాల నర్సింగ్, సమరెడ్డి ఈశ్వరరావు, జిసిసి సేల్స్ మాన్ వి ప్రసాద్, కాఫీ రైతులు పాల్గొన్నారు.



# ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై పాలకులకు సవతి ప్రేమ




కే కోటపాడు - అక్టోబర్ 15 మనం న్యూస్: ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుపై పాలకులు చిన్నచూపు చూస్తున్నారని , ఈ ప్రాంత ప్రజల జీవనాడి అయిన సుజల స్రవంతిని తక్షణమే పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు డిమాండ్ చేశారు. మంగళవారం కే కోటపాడు సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బాబు జగజ్జీవన్ రామ్ సుజల స్రవంతి ప్రాజెక్టు వల్ల ఉత్తరాంధ్రలో 18 నియోజకవర్గాలు , 408 మండలాలకు చెందిన 1200 కు పైగా గ్రామాల్లో సుమారు 30 లక్షల మందికి త్రాగునీరు , ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అత్యంత ప్రాధాన్యత కలిగించే ఈ ప్రాజెక్టును పాలకులు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణ గోదావరి డెల్టా ప్రాంతంలో 25 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు అందుతుండగా ఉత్తరాంధ్రలో రెండో పంటకు కేవలం ఏడు శాతం మాత్రమే సాగునీరు అందుతుందన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా అభివృద్ధి చెందిన ప్రాంతాలపై ప్రేమ చూపుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర పై చిన్నచూపు చూస్తుందని అన్నారు. ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులు నిర్మాణానికి రాబోయే బడ్జెట్లో నిధులు విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఇదే అంశాలపై అక్టోబర్ 22వ తేదీన అనకాపల్లి రోటరీ హాల్ లో జరుగు రైతుల ప్రాంతీయ సదస్సులో రాష్ట్ర అధ్యక్షుడు జి ఈశ్వరయ్య ఇతర రాష్ట్ర నాయకులు , మేధావులు పాల్గొంటారని అన్నారు. ఆనాటి సదస్సులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు రెడ్డి అప్పలనాయుడు , సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడి బాబు , వర్రీ సన్యాసినాయుడు , సీమసిరి రాము నాయుడు , సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ పివి సురేష్‌పై రాజకీయ కక్ష తగదు

**వైసిపి నాయకులు**



విశాఖపట్నం, అక్టోబర్ 15 మనం న్యూస్: వార్డు కార్పొరేటర్ పీ.వీ సురేష్ పై రాజకీయ కక్షలతో ఇబ్బందులకు గురిచేయాలనే దురుద్దేశంతో నమోదు చేసిన అక్రమ రౌడీషీట్ ను వెంటనే తొలగించాలని విశాఖ పశ్చిమ నియోజక వర్గం , మాజీ శాసన సభ్యులు మళ్ళ విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ గారి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమ జరిగింది.

ఈ కార్యక్రమంనికి మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు, రాజకీయ దురుద్దేశంతో కేసులు బనాయిస్తున్నారు., తప్పుడు కేసులతో వైసిపి నేతలను టిడిపిలో చేర్చుకోవాలని చూస్తున్నారు. , టిడిపి నేతల కేసులకు భయపడేది లేదు., టిడిపి నేతల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం. తప్పుడు కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటాం. పోలీసులు టిడిపి నేతల దగ్గరికి వెళ్లి రాజీ చేసుకోవాలని చెబుతున్నారు. టిడిపి నేతలు సినిమా పోలీసుల తయారయ్యారు.. పీవీ సురేష్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. సురేష్ పై రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండిస్తున్నాం అన్నారు

మాజీ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ మాట్లాడుతూ%ొ% టిడిపి నేతల కేసులకు భయపడేది లేదు.,వైయస్ జగన్ వారసులం., టిడిపి నేతల కాళ్లు పట్టుకుంటే పోలీసులు తొలిగిస్తారా., పీవీ సురేష్ పై రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వానికి ప్రజల బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి, ఈ కార్యక్రమంలో శాస్త్ర మండల సభ్యురాలు వరదు కళ్యాణి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు జాన్ వెస్లీ , డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, నియోజకవర్గ పరిశీలకులు మొల్లి అప్పారావు , తిప్పలు దేవన్ రెడ్డి , పెడాడ రమణకుమారి, ఫ్లోర్ లీడర్ల బాణాల శ్రీనివాసరావు, కార్పొరేట్లు స్వాతి దాస్ , అనిల్ రాజు, లావణ్య నాగరాజు , మువ్వల లక్ష్మీ సురేష్ , గుండపు నాగేశ్వరరావు, శశికళ , రెయ్యి వెంకటరమణ , బల్లా లక్ష్మణరావు, గుడివాడ అనూష, తిప్పల వంశీరెడ్డి, పార్టీ నాయకులు మాధవి వర్మ, పళ్ళ దుర్గ, శ్రీదేవి వర్మ, ఆల్ఫా కృష్ణ, బోని శివ రామ కృష్ణ, పాత్రుడు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయితీ బలోపేతమే లక్ష్యం

## సభ్యులు విధులు బాధ్యతల పై అవగాహన కలిగి ఉండాలి.ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి,అక్టోబర్15(మనంన్యూస్)గ్రామపంచాయితీల బలోపేతమే లక్ష్యంగా గ్రామిణ పంచాయితీ రాజ్ శాఖ ఆదేశాలమేరకు మండలంలోని ఉప సర్పంచ్లు,వార్డుసభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.పంచాయతీ



పాలనపై ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్లు,పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.అలాగే కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ కు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. మండలంలోని 24 పంచాయతీ లలో రెండు విడతలలో శిక్షణ ఇస్తామని ఇఓపి ఆర్డీ సీతయ్య తెలిపారు.

# భవిత కేంద్రంలో అవగాహన ర్యాలీ

భీమునిపట్నం, అక్టోబర్ 15, మనం న్యూస్: డిస్లెక్సీయా అవేర్నెస్ మంత్ ఈ నెల 14 నుండి 18 వరకు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక భవిత కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం డిస్లెక్సీయా (అభ్యసన వైకల్యము) కలిగిన పిల్లలు అక్షరాలను, పదాలను సరిగా పలకలేకపోవడం, చదవడంలోను, అర్థం చేసుకోవడంలోను లోపం కలిగినటువంటి పిల్లలును గుర్తించడం కొరకు అవగాహన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నూకరాజు, ఎంపీడీఓ హనుమంతు రావు, ఏవో నాగేష్, ఎంఈఓ 1 శివరాణి, ఎంఈఓ 2 జయప్రద, మోడల్ యుపి స్కూల్ కిరణ్, చిప్పాడ (ఎస్ ఏ ) రామస్వామి, ఐఈఆర్పి లు కేజీయా కుమారి, పార్వతి, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.




# కారు ఢీ కొని వ్యక్తి దుర్మరణం

తగరపువలస, అక్టోబర్ 15, మనం న్యూస్: తగరపువలస బైపాస్ గోస్తని జంక్షన్ సమీపంలో కారు ఢీ కొనడం తో తలకు బలమైన గాయాలు తగిలి వ్యక్తి అక్కడక్కడే దుర్మరణం పాలయ్యాడు. భీమిలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భీమిలి లో వాచ్ మెన్ గా పనిచేస్తూ తగరపువలస లో కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్న దాకమర్రి శ్రీను (40) తన తండ్రి సూరి, ఇద్దరు పిల్లలు దీపక్, సందీప్ లతో కలసి ఈ నెల 13 వ తేదీన విజయవాడ వెళ్లి అక్కడ దుర్గమ్మ తల్లి ని దర్శంచుకుని తిరుగు ప్రయాణం లో 14 వ తేదీ రాత్రి సుమారు 9.30 ప్రాంతంలో తగరపువలస బైపాస్ లో బస్ దిగారు. దిగిన వారు రోడ్డును క్రాస్ చేస్తున్న తరుణం లో విశాఖ నుండి విజయనగరం వైపు వెళ్తున్న కారు శ్రీను ని ఢీ కొనడంతో శ్రీను అక్కడికక్కడే పడి మృతి చెందాడు. శ్రీను తండ్రి సూరి పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు శ్రీను స్వగ్రామం కొట్టారుపిల్లి, విజయనగరం జిల్లా కాగా ఆయనకు భార్య రమణమ్మ, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.



# మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో చేతులు పరిశుభ్రతపై అవగాహన

భీమునిపట్నం, అక్టోబర్ 15, మనం న్యూస్: గ్లోబల్ హ్యాండ్ వాష్ సందర్భంగా ఆర్.తాళ్లవలస జడ్పీహెచ్ స్కూల్లో మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు 7 స్టెప్స్ తో హ్యాండ్ వాష్ కార్యక్రమం పై అవగాహన కలిగించారు. ప్రతి రోజు మనం వాష్రూమ్కి వెళ్లిన తర్వాత, ఆటలు ఆడిన తర్వాత, తినడానికి ముందు, ఇంట్లో పెంపుడు జంతువులను తాకిన తర్వాత, ఎత్తుకునే ముందు చేతులు కడుక్కోవడాన్ని వివరించారు. ఇలా చేయని పరిస్థితి లో చేతిలోని బ్యాక్టీరియా కడుపులోకి వెళ్లి అనేక రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున, ప్రతి రోజు హ్యాండ్ వాష్ అనేది శుభ్రంగా చేసుకోవాలని మ్యాజిక్ బస్ ట్రైనింగ్ కం మానిటరింగ్ ఆఫీసర్ దూడ రమేష్ విద్యార్థులకు తెలియచేసారు.





# మల్కాపురం ప్రభుత్వం పాఠశాలలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

విశాఖపట్నం అక్టోబర్ 15 మనం న్యూస్: గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా సృజన వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోమల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి అధ్యక్షతన జరిగినటువంటి కార్యక్రమంలో హ్యాండ్ వాషింగ్ చేయువిధానం, దానివల్ల జరిగే ప్రయోజనాలు, హ్యాండ్ వాష్ చేయకపోవడం వలన జరిగినటువంటి దుష్ఫలితాలు, పరిణామాల ను వివరించారు. అసోసియేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జ్యోతి శ్రీ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 15, 2008 నుండి హ్యాండ్ వాషింగ్ డే దినోత్సవంగా ప్రకటించడం జరిగినది. 80 శాతం రోగాలు చేతులు పరిశుభ్రంగా లేకపోవడం వల్లనే వస్తాయని, రక్త హీనత అరికట్టడంలో హ్యాండ్ వాష్ ప్రాధాన్యత వివరించారు. తదనంతరం విద్యార్థుల చేత సామూహిక హ్యాండ్ వాషింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కుమార్ సార్, దాసు మాస్టారు టి రామారావు మాస్టారు మంజుల తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికు ఘన సన్మానం

ముంచంగిపుట్టు అక్టోబర్ 15 (మనం న్యూస్) : విధుల పట్ల అంకిత భావంతో సచివాలయ సేవల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలో అందించి బదిలీపై వెళ్తున్న కించాయిపుట్టు పంచాయతీ కార్యదర్శి గోపి కు మంగళవారం వైస్ ఎంపీపీ సత్యనారాయణ ఆధ్వర్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఈశ్వరి, ఎస్ విజయ లు దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ.. మండలంలో కించాయిపుట్టు పంచాయితీ కార్యదర్శిగా పనిచేసిన గోపి ప్రజలకు అందుబాటులో ఉండి విధుల పట్ల అంకితభావంతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించారని ఆయన కొనియాడారు. సచివాలయ సేవల ద్వారా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు, పంచాయతీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన అన్నారు. బదిలీ అయిన ప్రాంతంలో కూడా ఆయన సేవలు ఇలానే కొనసాగిస్తూ ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పంచాయతీ కార్యదర్శి గోపి కు అభినందనలు తెలియజేశారు.

